# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 28.06.2025 | 24 క్యారెట్లు 8,98.500 | కిలో వెండి 1,17,900 | 25 °C | సంపుటి:3 | సంచిక: 181

www.vishalabharati.com




## 3 విడతల్లో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

**హైదరాబాద్:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారం నుంచి మొదలు కానుంది. శనివారం నుంచే విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. 3 విడతలుగా కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఆగస్టు23 నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుంది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి నేతృత్వంలోని ఇంజనీరింగ్ ప్రవేశాల కమిటీ శుక్రవారం మండలి కార్యాలయంలో సమావేశమైంది. సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన, మండలి వైస్ చైర్మన్లు ప్రొ. ఇటిక్యాల పురుషోత్తం, ప్రొ. ఎస్‌కే మహమ్మూద్, మండలి కార్యదర్శి ప్రొ. శ్రీరాం వెంకటేశ్, జేఎన్టీయూహెచ్ రెక్టార్ డాక్టర్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ. వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.



## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్

2

## మన పీవీ భారత రత్న..



భారతదేశానికే ఆయన ఒక ఆణిముత్యం : కేసీఆర్

2

బీఆర్ఎస్ హయాంలోనే సముచిత గౌరవం

## గిగ్ వర్కర్లకు శుభవార్త

- మంత్రి వివేక్ కీలక ప్రకటన
- త్వరలో ప్రత్యేక బోర్డు, చట్టం
- రాష్ట్రంలోని 4.5 లక్షల మందికి లబ్ధి

రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలు గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక చట్టాలు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలోని గిగ్ వర్కర్లకు శుభవార్త. వీరికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి ప్రకటించారు. త్వరలోనే గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు

మిగతా 2లో




## మాపై ఎందుకింత కోపం..!

- ఆర్టీసీ ఉద్యోగులను తిరిగి తీసుకోవాలని జీవో జారీ చేసిన ప్రభుత్వం
- జీవో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న సస్పెండయిన ఉద్యోగులు
- ఉద్యోగాలు లేక రోడ్డున పడ్డామని ఆవేదన
- తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం 938 జీవో జారీ
- వెంటనే ప్రభుత్వ జీవోను అమలు చేయాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బస్ భవన్ వద్ద సస్పెండయిన ఆర్టీసీ ఉద్యోగులు నిరసన చేశారు. తొలగించిన ఆర్టీసీ ఉద్యోగులను తిరిగి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఎండీ కార్మికులకు న్యాయం చేయకపోగా ఇబ్బందులు గురి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, సస్పెండైన ఉద్యోగులు ఆరోపించారు. ఆర్టీసీలో పలు కారాణాల నేపథ్యంలో తొలగింపునకు గరైన ఉద్యోగులను తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం 938 జీవో జారీ చేసింది. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ దీనిని ఇంకా ఎందుకని అమలు చేయడం లేదని సస్పెండైన ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. వీరంతా ఇవాళ హైదరాబాద్ బస్ భవన్ ముందు నిరసన తెలిపారు. వెంటనే ప్రభుత్వ జీవోను అమలు చేయాలని వారు విన్నవించారు. గతంలో సస్పెండ్ ఉద్యోగులు తమ సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లగా, త్రీమెన్ కమిటీని రూపొందించారు. ఉద్యోగులను తొలగించేంత పెద్ద తప్పులు వారం చేయలేదని కమిటీ స్పష్టం చేసింది. ఆయా ఉద్యోగాలను తిరిగి వారే తీసుకునే అవకాశం ఉందని నివేదికలో పేర్కొంది. దీని ఆధారంగానే ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆర్టీసీ

మిగతా 2లో



## స్కూటీని ఢీకొట్టిన టిప్పర్ లారీ..

2

తల్లి కండ్ల ముందే చిన్నారిపై నుంచి వెళ్లిన లారీ



## లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారం

**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో మళ్లీ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. దక్షిణ కోల్‌కతా కస్బా ఏరియాలోని లా కాలేజీ

మిగతా 2లో

## రేవంత్ సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

- ఎన్నికలు నిర్వహించకపోవడంపై హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ
- ఎన్నికలను సకాలంలో ఎందుకు నిర్వహించడం లేదో తెలపాలి
- విచారణను వచ్చే నెల 11న వాయిదా వేసింది
- ఇటీవల తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది

2






## పాపం వృద్ధులు..

2

అలా చేయడానికి మనసెలా వచ్చింది..

## గులాబీ కండువా కప్పుకున్న వారికీ ఇందిరమ్మ ఇండ్లు



- పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక జరిగింది
- నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయి
- వచ్చే మూడున్నరేళ్లలో మరో 20 లక్షల ఇళ్లు

2

## హాస్పిటల్‌లో చేరిన ఎంపీ రఘునందన్ రావు



- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చేరారు
- ఆర్థోపెడిక్ వార్డులో ఆయన చికిత్స పొందుతున్నట్లు తెలిసింది
- అభిమానులు ఆయన ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నారు

2

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం
28.06.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## న్యూస్ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య



తెలుగు జర్నలిస్ట్ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. న్యూస్ రీడర్, యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్(40) శుక్రవారం బలవర్మణానికి పాల్పడ్డారు. చిక్కడపల్లి ఠాణా పరిధి జవహర్‌నగర్‌లోని ఆమె నివాసంలో రాత్రి 10.30 గంటలకు ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ వివరాల ప్రకారం... ఫ్యానుకు లుంగీతో ఉరేసుకొని తనువు చాలించింది. ఐదేళ్ల క్రితం భర్తతో విడాకులు తీసుకున్న ఆమె.. కూతురు, మరో స్నేహితుడితో కలిసి ఉంటున్నారని సమాచారం. ఆమె మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

# పీవీ సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

**హైదరాబాద్:** మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మన పీవీ భారత ఠీవి..

**హైదరాబాద్:** 'పీవీ మన తెలంగాణ ఠీవి.. భారతదేశ ఆణిముత్యం..' అని బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు అభివర్ణించారు. పీవీ స్ఫూర్తితో ప్రజా సంక్షేమ పాలన కొనసాగించడమే వారికి మనం అర్పించే నివాళి అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన దేశాభ్యున్నతికి చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ బిడ్డగా, పాలనాదక్షుడిగా, భారత ప్రధానిగా.. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి, జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టిన గొప్ప వ్యక్తి పీవీ అని ప్రశంసించారు. బహు భాషా కోవిదుడుగా, సాహితీవేత్తగా, రాజకీయ దురంధరుడుగా, దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన తీరు అజరామరమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొద్దికాలమే పనిచేసినా ఆయన తెచ్చిన పాలనా సంస్కరణలు ఆదర్శమని కొనియాడారు. వారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని 'పీవీని తెలంగాణ ఠీవిగా' ప్రపంచానికి చాటిన ఘనత బీఆర్‌ఎస్ సర్కారుకే దక్కిందని తెలిపారు. పీవీ శతజయంత్యుత్సవాలను ఘనంగా జరుపుకోవడమే కా కుండా, భవిష్యత్తు తరాలు ఆయన కృషిని గుర్తుంచుకొని స్ఫూర్తి పొందేవిధంగా నెక్లెస్ రోడ్డుకు పీవీ మార్గ్‌గా నామకరణం చేశామని గుర్తుచేశారు. పీవీ 16 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పామని, పీవీ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఆయన వారసత్వం కొనసాగింపుగా కూతురు సురభి వాణీదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని గుర్తుచేశారు. పీవీకి భారతరత్న పురస్కారం ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని తెలిపారు. పీవీ కృషికి గుర్తింపుగా వంగర, లక్నెపల్లిని పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడంతోపాటు వరంగల్, కరీంనగర్, వంగర, ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో పీవీ కాంస్య విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. పీవీ గొప్పదనాన్ని స్మరించుకోవడం అంటే తెలంగాణ బిడ్డలు తమ గొప్పదనాన్ని గుర్తుచేసుకోవడమేనని కేసీఆర్ పేర్కొన్నారు.

# స్కూటీని ఢీకొట్టిన టిప్పర్ లారీ..

**దుండిగల్:** రెప్పపాటు సమయంలో జరిగిన ప్రమాదంలో కన్నతల్లి కండ్ల ముందరే ఓ చిన్నారి దుర్మరణం చెందిన హృదయ విదారక సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన రాజు రెడ్డి, నిహారిక దంపతులకు కొడుకు అభిమన్యు రెడ్డి (6), కూతురు ఉన్నారు. రాజు కుటుంబం గత కొంత కాలం క్రితం ఉపాధి కోసం వలస వచ్చి నగర శివారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి, దుండిగల్ మున్సిపాలిటీ లోని మల్లంపేట్ ఆకాష్ లేఔట్‌లో స్థిరపడింది. రాజు రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తుండగా, నిహారిక గృహిణి. అభిమన్యురెడ్డి బౌరం పేటలో గీతాంజలి స్కూల్లో ఒకటో తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగానే అభిమన్యురెడ్డిని ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో స్కూల్‌కు తీసుకువెళ్లేందుకు తన స్కూటీపై కొడుకును కూర్చోబెట్టుకున్న నిహారిక ఇంటి నుంచి పాఠశాలకు బయలుదేరింది. కొద్దిసేపటి అనంతరం స్కూటీ పల్లవి స్కూల్ వద్దకు రాగానే వెనుక నుంచి కంకర లోడుతో దూసుకు వచ్చిన టిప్పర్ లారీ (టీఎస్ 15 యు ఎఫ్ 4599) స్కూటీని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అభిమన్యు రెడ్డి రోడ్డుపై కుడివైపు పడిపోగా.. అతనిపై నుంచి టిప్పర్ లారీ టైర్లు దూసుకెళ్లాయి. దీంతో తల నుజ్జు నుజ్జై రెప్పపాటు సమయంలో అభిమన్యు రెడ్డి దుర్మరణం చెందాడు. కన్నుమూసి తెరిచేలోగా తన కొడుకు కానరాని లోకాలకు వెళ్లడంతో తల్లి రోదనలు మిన్నంటాయి. ఈ హృదయ విదారక దృశ్యం చూసే వాళ్లని సైతం కంటనీరు పెట్టించింది. సమాచారం అందుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, బాలుడు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది. కాగా పోలీసులు టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో నిహారిక సైతం గాయాలు కావడంతో చికిత్స కోసం ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

# లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారం

మొదటి పేజి తరువాయి

విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరగడం సంచలనమైంది. దీంతో మరోసారి రాష్ట్రంలోని విద్యా సంస్థలలో విద్యార్థుల భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి కాలేజీ మాజీ విద్యార్థితో పాటు, ప్రస్తుతం కాలేజీలో చదువుతున్న మరో ఇద్దరు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. సంఘటన వివరాల ప్రకారం, జూన్ 25వ తేదీ రాత్రి 7.30-8.50 గంటల మధ్య కస్బా లా కాలేజీ క్యాంపస్‌లో సామూహిక అత్యాచార ఘటన చోటుచేసుకుంది. దీనిపై బాధిత విద్యార్థిని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ముగ్గురు అనుమానితులను కస్టడీలోకి తీసుకున్నారు. ఈ ఘటనపై విచారణను ప్రారంభించిన పోలీసులు మరింత సమాచారం కోసం కాలేజీ ఆవరణలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. కాలేజీ యాజమాన్యం ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో వివిధ వర్గాల ప్రజల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాధితురాలి ఫిర్యాదుతో జయిబ్ అహ్మద్ (19), మనోజిత్ మిశ్రా (31) అనే ఇద్దరు కాలేజీ విద్యార్థులను గురువారం సాయంత్రం అరెస్టు చేశారు. వారిని విచారించిన అనంతరం ఇదే కాలేజీలో చదువుకున్న మాజీ విద్యార్థి ప్రమిత్ ముఖోపాధ్యాయ్ (20)ను పోలీసులు అతని నివాసంలో అరెస్టు చేశారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రమిత్ ముఖోపాధ్యాయ్‌ను ఈ కేసులో కీలక నిందితుడిగా చెబుతున్నారు. బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం చిత్తరంజన్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు.

**నిందితులకు రిమాండ్**

ఈ కేసులో నిందితులను అలిపోర్ అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, వచ్చే మంగళవారం వరకూ వారిని కోర్టు రిమాండ్‌కు పంపింది. నిందితుల్లో ఒకరైన మనోజిత్ మిశ్రా తృణమూల్ కాంగ్రెస్ నాయకుడని చెబుతున్నారు. ఈ ఘటనపై బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. లా కాలేజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం భయానకమని బీజేపీ ఐటీ సెల్ హెడ్ అమిత్ మాలవీయ పేర్కొన్నారు.

# పాపం వృద్ధులు..

కనీ పెంచిన తల్లిదండ్రులు బిడ్డలకు భారం అయిపోయారు. తోడుగా ఉండాల్సిన వయసులో వారిని వృద్ధాశ్రమాలకు పంపేస్తున్నారు. ఆ వృద్ధాశ్రమాల్లో చేరిన వారి జీవితం నరకంలా మారుతోంది. ఇందుకు ఉత్తర ప్రదేశ్‌లో వెలుగు చూసిన ఓ సంఘటన ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది. నోయిడాలోని సెక్టార్ 55లో ఆనంద్ నికేతన్ వృంద ఆశ్రమం ఉంది. ఆ ఆశ్రమంలో 39 మంది దాకా వృద్ధులు ఉన్నారు. వారిలో మగవారు, ఆడవారు కూడా ఉన్నారు. అయితే, ఆ ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది 39 మందితో దారుణంగా ప్రవర్తించారు. వృద్ధులకు నరకం చూపించారు. కొంతమందిని కట్టేసి హింసించారు. ఆశ్రమంలోని దారుణ దృశ్యాలను ఓ వ్యక్తి ఫొటోలు, వీడియోలు తీసి గత వారం సోషల్ మీడియాలో పెట్టాడు. ఆ ఫొటోలు, వీడియోలు వైరల్‌గా మారాయి. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారుల దృష్టికి కూడా వెళ్లాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర ప్రదేశ్ స్టేట్ ఉమెన్స్ కమిషన్ అధికారులు, నోయిడా పోలీసులు శుక్రవారం ఆశ్రమంపై రైడ్ చేశారు. అక్కడి దృశ్యాలను చూసి వారు షాక్ అయ్యారు. 39 మంది వృద్ధులు ఎంత నరకం అనుభవిస్తున్నారో తెలిసి వారి కళ్లు తడయ్యాయి. అది ఆశ్రమంలా కాకుండా.. నరకంలా ఉందని వారు గుర్తించారు. ఆ వృద్ధులు చిన్న చీకటి గదుల్లో బంధీలుగా ఉన్నారు. ఆ గదులు కంపుకొడుతూ ఉన్నాయి.

# గిగ్ వర్కర్లకు శుభవార్త

మొదటి పేజి తరువాయి




కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ.. వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త చట్టాన్ని తీసుకువస్తామని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. దేశంలో ఇప్పటికే రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలు గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించాయన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా అలాంటి చట్టాన్ని తీసుకురాబోతున్నట్లు మంత్రి వివేక్ తెలిపారు. గిగ్ వర్కర్ల హక్కుల అమలు కోసం ఇప్పటివరకు 66 సలహాలు, సూచనలు ప్రభుత్వానికి అందాయని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో ప్రభుత్వం తొలి అడుగు వేయబోతోందని, గిగ్ వర్కర్లకు సంబంధించిన కొత్త చట్టాన్ని త్వరలోనే కేబినెట్ ముందుకు తీసుకురాబోతున్నామని అన్నారు. మంత్రివర్గ ఆమోదం పొందిన తర్వాత ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త చట్టం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా సుమారు 4.5 లక్షల మంది గిగ్ వర్కర్లు లబ్ధి పొందుతారని మంత్రి వివేక్ అంచనా వేశారు. ఈ చట్టంలో ఒక కీలక ప్రతిపాదనగా 2 శాతం సెస్ (పన్ను) ను చేర్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సెస్ భారాన్ని వినియోగదారులు లేదా కంపెనీ యాజమాన్యం భరించాలని బిల్లులో పొందుపరుస్తామని మంత్రి వివరించారు. ఈ నిధిని గిగ్ వర్కర్ల సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత మరియు ఇతర ప్రయోజనాల కోసం వినియోగించనున్నారు. ఈ చర్యతో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించి, వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ చట్టం గిగ్ ఎకానమీలో పనిచేస్తున్న వారికి భద్రత, స్థిరత్వాన్ని అందించడంలో ఒక కీలక ముందడుగుగా పరిగణించబడుతుందన్నారు.

# హాస్పిటల్‌లో చేరిన ఎంపీ రఘునందన్ రావు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా పేరున్న మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆసుపత్రిలో చేరారు. సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. ఆర్థోపెడిక్ వార్డులో ఆయన చికిత్స తీసుకుంటున్నట్లు తెలిసింది. దీంతో ఆయన అభిమానులు, బీజేపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. రఘునందన్ త్వరగా కోలుకోని ఆసుపత్రి నుంచి డిశ్చార్జి కావాలని ప్రార్థిస్తున్నారు. కాగా, ఆయన ఆసుపత్రిలో చేరిక, హెల్త్ బులిటెన్‌పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఆసుపత్రిలో చేరికకు ముందు రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. సిట్ దర్యాప్తు ఒక డైలీ సీరియల్‌లా సాగుతోందని విమర్శిస్తూ.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ దుబ్బాక ఉపఎన్నికతోనే ప్రారంభమైందని.. తాను మొదటి బాధితుడినని స్పష్టం చేశారు. దుబ్బాక ఉపఎన్నిక సమయంలోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అప్పుడే డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కానీ ఇప్పటివరకు తన నుంచి వివరాలు తీసుకోలేదని.. ఫిర్యాదు చేసిన తనను కాదని సంబంధం లేని వ్యక్తులను సిట్ విచారణకు పిలుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసు విచారణలో చివరికి గాడిద గుడ్డు తప్ప ఏమీ తేలదని దుయ్యబట్టారు.

### గులాబీ కండువా కప్పుకున్న వారికీ

# ఇందిరమ్మ ఇండ్లు

**విశాలభారతి: స్టేట్ బ్యూరో:**



తెలంగాణలోని పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద ఇప్పటికే పలు గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక జరిగింది. ప్రస్తుతం వారు ఇండ్ల నిర్మాణాలు కూడా ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్లు పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించే ఒక బృహత్తర కార్యక్రమంగా ప్రభుత్వం పేర్కొంటోంది. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని సర్కార్ చెబుతోంది. తాజాగా.. గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. పార్టీలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తామని స్పష్టం చేశారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. రాబోయే రెండు, మూడు విడతల్లో గులాబీ కండువా (BRS) కప్పుకున్న అర్హులకు కూడా ఇళ్లు కేటాయిస్తామని ప్రకటించారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల నివాసాలు మంజూరు చేశామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. వచ్చే మూడున్నరేళ్లలో మరో 20 లక్షల ఇళ్లను కేటాయించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. రెండు పడక గదుల ఇళ్ల సముదాయం, మహిళా, ట్రాఫిక్, గ్రామీణ ఠాణాలు, అలాగే ఎలిగేడు మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మంత్రి పొంగులేటి కీలక కామెంట్స్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి పొంగులేటి విమర్శించారు.

# మాపై ఎందుకింత కోపం..!

మొదటి పేజి తరువాయి




యాజమాన్యం తమను విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో తమ కుటుంబాలు రోడ్డున పడతాయని సత్తుపల్లి డిపో రిమువల్ కండక్టర్ ప్రసాద్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు వెయ్యి మందికి పైగా ఉన్న తమను తిరిగి ఉద్యోగాలకు తీసుకోవాలని ఆర్టీసీ సీఎండీకి వినతిపత్రం ఇవ్వడానికి వచ్చారు కానీ, ఆర్టీసీ ఎండీ, సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో వారు తీవ్రంగా నిరుత్సాహానికి గురయ్యారు. సస్పెండయిన కార్మికులలో ఉద్యోగం నుంచి తీసేంత తప్పులేమీ చెయ్యలేదని త్రీమెన్ కమిటి చెప్పింది. వీరికి మరో అవకాశం ఇవ్వమని 496 మంది కోసం ప్రభుత్వం ఓ జీవోను జారీ చేసింది. కానీ ఈ జీవోనూ ఆర్టీసీ ఎండీ ఎందుకని పాటించడం లేదు? జీవోను అమలు చేస్తాం లేదా, అమలుచేయం అని నోటీస్ బోర్డుపై అతికించాలని అంటున్నారు.

# రేవంత్ సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**




తెలంగాణలోని మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై హైకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది జనవరి 26న ముగిసినప్పటికీ.. ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించకపోవడంపై దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. మున్సిపల్ ఎన్నికలను సకాలంలో ఎందుకు నిర్వహించడం లేదో కారణం తెలపాలని హైకోర్టు తన నోటీసుల్లో ప్రభుత్వాన్ని స్పష్టంగా కోరింది. తదుపరి విచారణను వచ్చే నెల 11న వాయిదా వేసింది. ఈ నోటీసులతో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై మరింత పెరిగింది. సాధారణంగా, పాలకవర్గాల పదవీకాలం ముగియడానికి ముందే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల నిర్వహణలో నెలకొన్న జాప్యంపై హైకోర్టు సీరియస్‌గా ఉంది. ఈ హైకోర్టు నోటీసుల తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని చూడాలి మరి. కాగా, తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై దాఖలైన పిటిషన్లపై ఇటీవల తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. జస్టిస్ టి. మాధవి దేవి నేతృత్వంలోని సింగిల్ జడ్జి బెంచ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ 30, 2025 నాటికి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం జనవరి 31, 2024న ముగిసింది. అప్పటి నుండి సుమారు 18 నెలలుగా ఎన్నికలు నిర్వహించకపోవడంపై మాజీ సర్పంచ్‌లు సహా పలువురు పిటిషనర్‌లు హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికైన ప్రతినిధులకు బదులుగా ప్రత్యేక అధికారులను నియమించడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్‌లు వాదించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లతో సహా వార్డుల విభజన, రిజర్వేషన్ల ప్రక్రియను 30 రోజులలోపు పూర్తి చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం నుంచి సమాచారం అందిన తర్వాత 60 రోజులలోపు గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, ఫలితాలను ప్రకటించాలని ఆదేశించింది. మొత్తంగా, ఎన్నికల ప్రక్రియను సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలని హైకోర్టు గడువు విధించింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
28.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## న్యాయస్థానాల్లో అంబేడ్కర్ చిత్రపటం ప్రదర్శించాలని వినతి



**ఎల్బీనగర్, విశాలభారతి :** తెలంగాణ హైకోర్టుతో సహా రాష్ట్రంలోని అన్ని న్యాయస్థానాల్లో రాజ్యాంగ రూపశిల్పి డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రదర్శించాలంటూ న్యాయవాదులు%ఽ% బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఇదే అంశంపై కర్ణాటక హైకోర్టులో తీర్మానం చేసి అమలు చేస్తున్నారని తెలి పారు. బెంగళూరులోని హైకోర్టుతో పాటు ధార్వాడ్, కలబురగి, ఇతర జిల్లాల్లో అంబేడ్కర్ చిత్రపటాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని ఇక్కడా అమలు చేయడం ఆయనకు అందించే నివాళి అని, రాజ్యాంగ బాధ్యతను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు రఘు నాథ్, మంచర్ల విష్ణు, ఇతర సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## వైభవంగా పూరి జగన్నాథ్ రథయాత్ర

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

పూరీ జగన్నాథ రథయాత్ర ఘనంగా సాగింది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి లో పూరి జగన్నాథ్ రథయాత్ర పండుగను పురస్కరించుకొని కాటేదాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాటేదాన్ హనుమాన్ దేవాలయం నుంచి లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ లోని శ్రీ పూరి జగన్నాథ్ ఆలయం వరకు రథయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జగన్నాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. నాయకులు ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్, మన్మోహన్ రెడ్డి, గాయదర్, అభిమన్యు, పొప్పట్ మున్నా, ఎన్ను శంకర్ రెడ్డి, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



## ఆగి ఉన్న బస్ ఎక్కి డ్రైవర్ సీట్ లో కూర్చొని హల్ చల్

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ బస్టాండ్ వద్ద ఆగి ఉన్న బస్ ఎక్కి డ్రైవర్ సీట్ లో కూర్చొని బస్ ను స్టార్ట్ చేసి హల్ చల్ సృష్టించిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ సి ఏ సి బస్టాండ్ లో డ్యూటీ లో ఉండగా ఉదయం సుమారు 8 గంటల సమయంలో హయత్ నగర్- 2 డిపో నుంచి వచ్చిన ఎలక్ట్రికల్ బస్సు బస్టాండ్ వద్ద కు వచ్చినట్లు డ్రైవర్ తో పాటు కండక్టర్ టీ తాగడానికి వెళ్లిన సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి బస్సు వద్దకు వచ్చి బస్సు ఎక్కడంతో పాటు డ్రైవర్ సీట్ లో కూర్చొని బస్ స్టార్ట్ చేయడంతో ప్రయాణికులను బయోం దోళనకు గురయ్యారు, హయత్ నగర్ ఆర్టీసీ డిపో ఫిర్యాదు మేరకు వెంటనే డయల్ 100 సర్వీస్ కాల్ చేయ దంతో పెట్రోల్ మొబైల్ సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు, ఆ వ్యక్తిని హయత్ నగర్ పిఎస్ సిబ్బంది ఆలేటి ఆషారాం వద్దకు చేర్చినట్లు ఆర్టిసి కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపారు.




## దోమల నివారణకు చర్యలు

### డిప్యూటీ కమిషనర్ రవికుమార్

**రాజేంద్రనగర్, విశాల భారతి:**

దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన సర్కిల్ పరిధిలోని బన్సీలాల్ నగర్ లో దోమల నివారణ ఫాగింగ్ కు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దోమల నివారణకు సర్కిల్ పరిధిలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. అన్ని కాలనీల్లో ఫాగింగ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రిపురం వార్డుకు సంబంధించి రికార్డులను పరిశీలించారు.



## సీఎం సహాయనిది చెక్కు పంపిణీ

**చౌటుప్పల్, విశాలభారతి:**

మండలంలోని కొయ్యలగూడెం గ్రామస్తులైన గంజి శివజ్యోతి కుటుంబానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి కింద 51,000 రూ- చెక్కును లక్కారం కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండలం అధ్యక్షులు బోయ దేవేందర్ మరియు చౌటుప్పల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ చేతుల మీదగా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భార్గవ్, కొయ్యలగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, కొయ్యలగూడెం కాంగ్రెస్ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్,ఎర్రగుంట నరసింహ, ఏల మురళి,పొట్ట బత్తిని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**




తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా సమితి సమావేశం నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం రావి నారాయణ రెడ్డి కాలనీ పేస్ -2 సీపీఐ కార్యాలయం నందు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ముచ్చపోతు రాము అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా ఇన్చార్జి ముత్యాల యాదిరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పల్లె నర్సింహా మాట్లాడుతూ సమగ్ర సంస్కృతి విధానం ప్రకటించాలని రాష్ట్రస్థాయి కళాకారుల సదస్సు జరుగుతుందని పల్లె నరసింహ తెలిపారు, శుక్రవారం 30న జరిగే సదస్సులో కవులు కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని హెల్త్ కార్డులు జారీ చేయాలని ఉద్యమ కళాకారులకు సారథిలో ఉద్యోగాలు కల్పించాలని ఉద్యోగ భద్రతను పిల్లల చదువులకు ప్రయాణాల్లో రాయితీలు కనిపించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కళాకారుల కోట ప్రత్యేకంగా క్రీడాకారుల మాదిరిగా కళాకారులకు సంబంధించిన స్థానం కల్పించాలని ఉన్నారు, రంగారెడ్డి జిల్లా కళాకారుల తీర్మానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు, 30న జరిగే సదస్సులో రంగారెడ్డి జిల్లా కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పించారు, ఈ సందర్భంగా ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ.. కళాకారులు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన పాత్ర పోషించిరని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏ పోరాటంలో నైనా కళాకారుల పాత్ర ముందుంటుందని ప్రజా నాయకులు మీటింగ్ పెట్టి మాట్లాడాలన్నా ముందుగా కళాకారులు తమ అట పాటలతో ప్రజలను ఉర్రుతలుగించి కూర్చోబెట్టినా తర్వాతే నాయకుల ప్రసంగం ఉంటుందని కొనియాడారు, తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులకు ఎల్లవేళలా వారికీ సంబంధించిన డప్పులు, బట్టలు, చీరలు, గజ్జెలు రకరకాల వస్తువులు తీసుకోవడానికి ప్రజా నాట్య మండలి ఇంచార్జిగా నా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని వాగ్దానం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ కోశాధికారి పగడాల మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి భాస్కర్, కోలాట బృందం నాయకులు, అడిమయ్య, శ్రీకాంత్, సావిత్రి, మంగ, శైలజ, మల్లేష్ తో పాటు కళాకారులు, కాలాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రజకులు రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమించాలి

### తన్నీరు రాంప్రభు

**తిరుమలగిరి, విశాలభారతి :**



రజకులు ఐక్యతగా ఉండి హక్కుల సాధన కోసం, పోరాడుతూనే రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు అన్నారు. తిరుమలగిరి పట్టణంలోని శుక్రవారం నాడు మండల రజక సంఘం నూతన కమిటీ కి సన్మానోత్సవ సమావేశంలో తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రజక సామాజిక వర్గం వారు పది లక్షల మంది ఉన్న రాజకీయంగా ఒక ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారని, జనాభా దామాషా ప్రకారం ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ, ఒక ఎంపీ తో పాటు రెండు ఎమ్మెల్సీలు ఉండాలని అన్నారు. రాష్ట్రంలో రజకులు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో మన ప్రాతినిధ్యం ఉండాలంటే సంఘటితంగా ఉండి ప్రభుత్వాల పైన పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు. దానికి తోడు రాష్ట్రంలో రజక ఫెడరేషన్ చైర్మన్ తో పాటు పాలకమండలి ఏర్పాటు చేయాలని, రజక సామాజిక వర్గంలో ధీర వనిత, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు మీద జనగామ జిల్లాకు నామకరణం చేయాలని, రజకుల కు వారి యొక్క జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని, కోరారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైనటువంటి మండల కమిటీకి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు పులిమామిడి సోమయ్య, గౌరవ అధ్యక్షులు అవనగంటి నరసయ్య, రజక సంఘం ఉపాధ్యక్షులు వడపల్లి సోమనర్సయ్య, పులిమాటి వెంకన్న, దామర జల్లయ్య, మండల కోశాధికారి పోరెల్ల వెంకన్న, ప్రచార కార్యదర్శి సట్టు నరసయ్య, మడిపెద్ద యాకన్న నల్ల తీగల శేషగిరి పాలెపు వెంకన్న, దామెర నరేష్, పోరెళ్ళ లక్ష్మయ్య, భోనగిరి ముత్తయ్య, మెతుకు అంజయ్య, పులిమామిడి బిక్షం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం బీసీ సంక్షేమ సంఘం నాయకులు చింతకింది సోమనారాయణ, సుంకరి కిరణ్, ముద్దంగుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం



### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్

**దేవరుప్పుల, విశాలభారతి:**

రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా జమ అయిన సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా నల్ల శ్రీరామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని,కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని,గత ప్రభుత్వం రుణమాఫీ చేస్తా అని పది సంవత్సరాలు కాలయాపన చేశారే తప్పా ఏ ఒక్క రైతుకు రుణమాఫీ చేసిన సందర్భాలు లేవని,ఇవాళ రైతులకు ఎకరానికి పన్నెండు వేల రూపాయల చొప్పున రైతు భరోసా ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,పేద,బడుగు,బలహీన వర్గాలకు ఇవాళ అండగా ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఒక్కరికి ఇచ్చిన దాఖలు లేవని,కానీ మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని,పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని,గత ప్రభుత్వంలో వారి కార్యకర్తలకే డబుల్ బెడ్రూం ఇళ్లకు ఇచ్చుకున్నారని,కానీ మా ప్రభుత్వం అలా కాదని,ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కాసారపు ధర్మారెడ్డి,ఎస్టీ,ఎస్సీ మండల అధ్యక్షులు భూక్య సజ్జన్, ఇనుముల నాగరాజు,మండల యూత్ అధ్యక్షుడు పులిగిళ్ళ వెంకన్న,ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనగిరి యాకస్వామి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం
28.06.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





## ప్రగతి నగర్ కాలని సమస్యలు తప్పక పరిష్కరిస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ , విశాలభారతి:**

రామంతపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ లో నెలకొన్న సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసంలో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. కాలనీ ప్రధాన సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్స్ , వాటర్ డ్రైనేజీ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి , వెంకట్ రావు, కృష్ణమూర్తి, బుచ్చిరెడ్డి, జగదీశ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## సర్టిఫికెట్ అందుకున్న సూర్య ప్రకాష్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

ఢిల్లీలో నిర్వహించిన ట్రైనింగ్ లో భాగంగా బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ నుంచి జూనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాష్ శుక్రవారం సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పురపాలక సంఘం అధికారులు సిబ్బంది అభినందించారు.



## రేణుక ఎల్లమ్మ కళ్యాణ గోడ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ రేణుక ఎల్లమ్మ కళ్యాణ వాల్పోస్టర్ తో పాటు పత్రికలను ఆవిష్కరించారు. హయత్ నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పారంద స్వామి, అధ్యక్షులు ఎర్ర రవీందర్ తో పాటు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ పాల్గొని వాల్పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎస్ఐ రాజేష్ హయత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రవీందర్ గౌడ్, బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు జనగే విష్ణు తో పాటు వివిధ పార్టీల నాయకులు శ్రీ శ్రీ హయత్ నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు జొరల నాగభూషణం, ప్రధాన కార్యదర్శి దాసరి మోని కృష్ణ, కోశాధికారి పిట్టల సంఘం, సహాయ కార్యదర్శి వంజరి నరసింహ, సహాయ ఉప కోశాధికారి కొమ్ము శ్రీధర్, ప్రచార కమిటీ కార్యదర్శి శివరాత్రి మధు తో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలుజారి వ్యక్తి మృతి

### జీనియస్ విత్తనాల గోదాం పైకప్పు మారుస్తున్న క్రమంలో జారిపడి మృతి చెందిన మల్లేష్

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

కోహెడ గ్రామ శివారులో గల జీనియస్ విత్తనాల గోదాం పైకప్పు రేకులను మారుస్తున్న క్రమంలో కాలుజారి కింద పడటంతో తీవ్ర గాయాల పాలై మార్గం మధ్యలో మృతి మృతిచెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కోహెడ గ్రామ శివారులో గల జీనియస్ విత్తనాల గోదాం పైకప్పు రేకులను అమర్చడం కొరకు కోహెడ గ్రామానికి చెందిన మహేశ్వర చారి విష్ణు చారి అనే ఇద్దరు వ్యక్తులను పని అప్పగించడం జరిగిందని శుక్రవారం ఉదయం మహేశ్వర చారి,విష్ణు చారి తో పాటు తన స్నేహితుడు పొట్ల చెరువు మల్లేష్ తండ్రి బాలరాజు( 50) వీరు జీనియస్ విత్తనాల గోదాం పాత రేకులను తీసి కొత్త వాటిని అమర్చే పనిని చేయుటకు ఉదయం వచ్చినట్లు పనిచేయుచున్న క్రమంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు గోదాం పై నుండి మల్లేష్ కాలుజారి కింద పడిపోవడంతో తలకు బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ సహాయంతో వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ తరలిస్తున్న సమయంలో మార్గం మధ్యలో చనిపోయినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు మల్లేష్ మృతదేహన్ని ఉస్మానియా హాస్పిటల్ మార్చురికి తరలించడం జరిగిందని తెలిపారు.

## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

**న్యూఢిల్లీ:** జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్పోర్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (అ÷ుఎఅఅ) ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా సిస్టమ్ల సహాయంతో ఇంధన స్టేషన్లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ–ఔఅఖీ ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి.

## యాదయ్యను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల విశాలభారతి:** మండలం,కడవెండి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్ కాశబోయిన నగేష్ తండ్రి యాదయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్స పొంది వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా ఈ రోజు వారి నివా సానికి వెళ్లి వారిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్య క్షుడు బస్వ మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్,మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సన్మాన కార్యక్రమం

**చౌటుప్పల్, విశాలభారతి:**

మండలంలోని చౌటుప్పల్ టీజీఆర్ఎస్, జేసి గురుకులం నందు ఉపాధ్యాయురాలుగా, ప్రధానోపాధ్యాయురాలుగా విశిష్ట సేవలు అందించిన సరోజమ్మ,గోపాల్ రెడ్డి కి పదవి విరమణ సందర్భంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఈఐఎస్ సెక్రటరీ సిహెచ్ రమణ కుమార్ హాజరై సరోజమ్మ యొక్క సమన్వయ పాలన నిబద్ధతను ప్రశంసిస్తూ పాఠశాలను అభివృద్ధి చేయడంలో ఎనలేని కృషి చేశారని చెప్పడం జరిగింది. డిప్యూటీ సెక్రటరీ సిహెచ్ ప్రసాద్ మరియు చౌటుప్పల్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ సరోజమ్మ విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి వారిని అన్ని రంగాలలో ముందంజలో ఉండేలా చేయడానికి తన వంతు కృషి చేశారని తెలపడం జరిగింది. విద్యార్థుల పట్ల సరోజమ్మ ప్రేమానురాగాలు వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సరోజమ్మ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులుగా తన వంతు విధులను సక్రమంగా నిర్వహించడంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు అన్ని విధాలుగా సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ పూర్వ విద్యార్థినిలు కుటుంబ సభ్యులు సహ ఉద్యోగులు బోధనా మరియు బోధనేతర సిబ్బంది కలిసి సరోజమ్మ కు ఘనంగా సన్మానం చేశారు.



# ఫోన్ ట్యాపింగ్‌లో వాంగ్మూలం నమోదు

### సిట్ ముందు వివరణ ఇచ్చిన కామారెడ్డి కాంగ్రెస్ నేత

**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు దేవరాజు గౌడ్ సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారు. 2023 ఎన్నికల సమయంలో దేవరాజు గౌడ్ ఫోన్ ట్యాప్ అయ్యింది. దీంతో సిట్ అధికారుల నుంచి సమాచారం అందడంతో వాంగ్మూలం ఇచ్చేందుకు శుక్రవారం జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయనికి దేవరాజు వచ్చారు. కాంగ్రెస్ నేత నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం దేవరాజు మీడియాతో మాట్లాడారు. సిట్ పిలుపు మేరకు వాంగ్మూలం ఇవ్వడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. 2023 ఎలక్షన్ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా నుంచి పోటీ చేశారని... అదే సమయంలో తాను కూడా ఆ జిల్లా గెలుపు బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. తమ



ప్రణాళికలు తెలుసుకునేందుకే ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని చెప్పారు. చట్టానికి వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో తన ఇంటిలో అక్రమంగా సోదాలు చేశారని అన్నారు. ఎలక్షన్ టైమ్‌లో తన ఫోన్ ట్యాప్ అయినట్టు అనుమానం వచ్చిందని చెప్పుకొచ్చారు. ఆ టైంలో తనతో పాటు కుటుంబ సభ్యులు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసి ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు వ్యక్తుల్ని గుర్తించి శిక్షించాలని దేవరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మరోవైపు చేవెళ్ల ఎంపీ, బీజేపీ నేత కొండ విశ్వేశ్వర్ రెడ్డి కూడా సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. 2023 నవంబర్‌లో ఎంపీ ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు.. వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా సమాచారం అందజేశారు. ఉదయం ఎంపీ.. సిట్ కార్యాలయానికి రాగా.. ఆయన స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. మునగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులు చూపించారని.. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాక తన ఫోన్‌ట్యాప్ అయినట్లు కన్ఫామ్ అయ్యిందని ఎంపీ కొండ విశ్వేశ్వర రెడ్డి వెల్లడించారు.

# జగన్ కాన్వాయ్ ఢీకొని సింగయ్య మృతి

పల్నాడు జిల్లా రెంటపాళ్లలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో సింగయ్య అనే వృద్ధుడు మాజీ సీఎం కారు కింద నలిగి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా జగన్ రెడ్డి వాహనాన్ని రవాణా శాఖ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. సింగయ్య మృతిపై ఇప్పటికే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంచారు. ఈ క్రమంలో ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్‌ను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరిగాయి. కాగా.. ఇటీవల రెంటపాళ్ల పర్యటనకు జగన్ వచ్చిన సందర్భంగా గుంటూరు ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ అధినేత కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై గుంటూరు నల్లపాటు పీఎస్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్ మోహన్ రెడ్డి, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, విడుదల రజినీ, పేర్నినాని పేర్లు చేర్చారు. ÷ళిసు నమోదు అనంతరం నల్లపాడు పోలీసులు సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణించిన కారును తాడేపల్లికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఆ కారును గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉంచారు. ఈరోజు గుంటూరుకు చెందిన రవాణా శాఖ అధికారులు.. జగన్ కారు ఫిట్ నెస్‌ను చెక్ చేశారు. ఆర్టీవోకు చెందిన మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఓ టీం గుంటూరు ఎస్పీ కార్యాలయానికి వచ్చి జగన్ వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనం ఫిట్‌గా ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. యితే జగన్ వాహనం విషయంలో గుంటూరు ఎస్పీ రెండు రకాల ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. తొలుత జగన్ పర్యటన రోజు 0001 సఫారీ వాహనం ఢీకొని సింగయ్య మృతిచెందారని ప్రకటించారు. నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే పడి సింగయ్య మృతి చెందిన వీడియో బయటకు రావడంతో గుంటూరు ఎస్పీ మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ వాహనం కింద పడే సింగయ్య మృతి చెందినట్లు చెప్పారు. అలాగే ఈ ప్రమాదానికి సంబంధించి డ్రైవర్ రమణారెడ్డి, జగన్‌తో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. దీనిపై గుంటూరు జిల్లా పోలీసులపై కూడా అనేక విమర్శలు వచ్చిన నేపథ్యంలో.. తదుపరి విచారణలో ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చూడాలని గుంటూరు పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు ఏపీ హైకోర్టులో మాజీ సీఎం జగన్‌కు స్వల్ప ఊరట లభించింది. సింగయ్య మృతి ఘటనలో తనపై నమోదైన కేసును కొట్టి వేయాలని హైకోర్ట్‌లో జగన్ క్వాష్ పిటీషన్‌ను దాఖలు చేశారు. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా.. జగన్ తరఫున న్యాయవాదులు వాదనలు వినిపి ంచారు. అయితే కేసు విచారణను జూలై 1కి (మంగళవారం)కు వాయిదా వేసింది కోర్టు. అప్పటి వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

### అనవసర నేతలను విచారిస్తున్న సిట్

### ఫిర్యాదు చేసిన తనను మాత్రం దూరం పెట్టారు

### దుబ్బాక నుంచే ట్యాప్ అయినట్లు పలుమార్లు ఫిర్యాదు

### మెద్ బిజెపి ఎంపి రఘునందన్ రావు వెల్లడి

**హైదరాబాద్:** దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిదగుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించు కోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల



భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమ్జ్గ÷న్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళ్ళు లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.